# వరప్రదాయిని..

- నాగర్‌కర్నూల్ జిల్లాలో సిరుల పంటలు
- బీళ్లను మాగాణుల్లా మార్చిన ప్రాజెక్టు
- ఎండాకాలంలోనూ నిండుగా చెరువులు
- 4 లక్షల ఎకరాల్లో కృష్ణమ్మ పరుగులు
- ఏడాదికి రెండు పంటల సాగు
- పాలమూరు ప్రాజెక్టు పూర్తయితే మరో కోనసీమగా జిల్లా ..

**రిజర్వాయర్ల సామర్థ్యం**

| రిజర్వాయర్ పేరు | నీటి సామర్థ్యం(టీఎంసీ) |
|---|---|
| ఎల్లూరు | 0.35 |
| సింగోటం | 0.55 |
| జొన్నల బొడుగ | 2.14 |
| గుడిపల్లి | 0.96 |





ఎంజీకేఎల్ఐ గుడిపల్లి రిజర్వాయర్, కాల్వలు

నాగర్‌కర్నూల్, అక్టోబర్ 19(నమస్తే తెలంగాణ) : కందనూలు.. గతంలో కరువు కాటకాలకు కేరాఫ్ అడ్రస్.. గ్రామాల్లో ఒక్క పూట తిండికి నోచుకోని పేదలు వేలల్లో.. ఊర్లల్లోకి వస్తుంటె సర్కారు తుమ్మ చెట్లు, చుక్కనీరు లేక మైదానం లా తలపించే చెరువులు.. ఎండాకాలం వస్తే తాగునీటి కోసం రాత్రింబవళ్లు కుళాయిలు, ట్యాంకర్ల వద్ద పడిగాపులు.. బిందెలతో రోడ్లు, ఆఫీసుల వద్ద ధర్నాలు.. ఇక సేద్యం బహుదూ రం.. పదెకరాలున్న రైతులూ పట్నంలో వలస కూలీలే.. భూ ములన్నీ బీళ్లుగా పందులకు ఆవాసాలు.. దీంతో హైదరాబాద్, ముంబై, ఒడిశా తదితర రాష్ట్రాల్లో పొట్టకూటి కోసం వృద్ధులైన కన్న తల్లిదండ్రులు, పాలు తాగే పిల్లలను ఇండ్ల వద్దే వదిలి కన్నీళ్లతో దేశంలో భవన నిర్మాణరంగంలో పని చేసేదీ ఇక్కడి పేదలే. ఇవన్నీ ఇప్పుడు గతం. తెలంగాణ స్వరాష్ట్ర సాధన ఈ కష్టాలన్నింటికీ శాశ్వత పరిష్కారాన్ని ఇచ్చింది. దీనిలో ప్రధాన భూమిక మహాత్మాగాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకం. శ్రీశైలం బ్యాక్ వాటర్ ఆధారితంగా కొల్లాపూర్ మం డలం ఎల్లూరులోని రేగుమాన్‌గడ్డ వద్ద ప్రాజెక్టుకు అంకురార్పణ జరిగింది. శ్రీశైలం రిజర్వాయర్ అప్రోచ్ చానల్, టన్నెల్ ద్వారా కృష్ణా నదిలోని నీటిని ఎత్తిపోతల ద్వారా ఎల్లూరు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నింపి, గ్రావిటీ కెనాల్ ద్వారా సింగోటం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నింపుతారు. అక్కడి నుంచి గ్రావిటీ కాల్వ, టన్నెల్ ద్వారా రెండో దశలో ఎత్తిపోసి పెద్దకొత్తపల్లి మండలం జొన్నలబొగుడ రిజర్వాయర్‌ను నింపుతారు. ఇక్కడి నుంచి గోపాల్‌పేట మండలం గౌరిదేవిపల్లి, నాగర్‌కర్నూల్ మండలం గుడిపల్లి మధ్యనున్న ప్రాంతంలో ఏర్పాటు చేసిన రిజర్వాయర్ ద్వారా మూడో దశ ఎత్తిపోతలను నింపుతున్నారు. అక్కడి నుంచి అచ్చంపేట నియోజకవర్గంలోని అచ్చంపేట, బల్మూర్, లింగాల, ఉప్పునుంతల, వంగూరు, నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలోని నాగర్‌కర్నూల్, బిజినేపల్లి, తాడూరు, తిమ్మాజిపేట, తెలకపల్లి, కల్వకుర్తి నియోజకవర్గం కల్వకుర్తి, వెల్దండ, మాడ్గుల(రంగారెడ్డి జిల్లా), జడ్చర్ల నియోజకవర్గంలోని మిడ్జిల్(మహబూబ్‌నగర్ జిల్లా), వనపర్తి జిల్లా పరిధిలోని వనపర్తి, గోపాల్‌పేట, పెద్దమందడి, ఖిల్లాఘణపూర్ ప్రాంతాల్లో 3.40లక్షల ఎకరాలకు సాగునీరు అందించడమే లక్ష్యంగా ప్రాజెక్టు డిజైన్ చేయబడింది. తొలుత 1984 సంవత్సరంలో ప్రాజెక్టు రూపకల్పనకు చర్చ జరిగింది. నాటి టీడీపీ ప్రభుత్వం ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసి విడిచిపెట్టింది. 2002లో దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో రూ.1,766కోట్ల అంచనాతో 2014నాటికి రూ.37,00కోట్లకు చేరుకొంది. కాగా తెలంగాణ ఉద్యమ సెగతో 2012లో నాటి సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డి ఎల్లూరు రిజర్వాయర్‌ను ప్రారంభించారు. కానీ కల్వకుర్తికి ఉద్దేశించిన ఈ పథకం లక్ష్యం మధ్యలోనే నిలిచిపోయింది. ఆ తర్వాత స్వరాష్ట్రం రావడంతో పాటుగా పెండింగ్ బిల్లులు చెల్లించి, అడ్వాన్సు మొబిలైజేషన్ కింద నిధులు చెల్లించి సీఎం కేసీఆర్ ఆదేశాలతో నాటి భారీ నీటిపారుదల శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు జొన్నలబొగుడ వద్ద రాత్రి వేళల్లో నిద్రించి పనులు శరవేగంగా చేసేలా కృషి చేశారు. పెండింగ్‌లో ఉన్న రిజర్వాయర్లు, పంపుహౌస్‌లు, విద్యుత్ పనులు, భూసేకరణ పూర్తి చేశారు. ఇలా 2015-16 సంవత్సరంలో ప్రాజెక్టులోని జొన్నల బొగుడ(2.14టీఎంసీలు), గుడిపల్లి రిజర్వాయర్(0.96టీఎంసీలు) అందుబాటులోకి వచ్చాయి. అలాగే కొల్లాపూర్ మండలంలోని సింగోటం శ్రీవారి సముద్రం(0.55టీఎంసీలు) బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌గా మారింది. ప్రాజెక్టు ఆయకట్టును 4.20లక్షల ఎకరాలకు పెంచారు. జిల్లాగా మారిన ఈ నాలుగేండ్లలో చెరువులను, కుంటలను నింపుతూ బీడు భూములను పచ్చని మాగాణుల్లా మార్చా యి. జిల్లాలో 500వరకు పెద్ద చెరువులను నింపుతున్నారు. దీనివల్ల అదనంగా 50వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందుతోంది. ఇదిలా ఉంటే ఈప్రాజెక్టు ఆధారంగా కొత్తగా బిజినేపల్లి మండలం లట్టుపల్లి వద్ద మార్కండేయ రిజర్వాయర్ నిర్మాణం చేపట్టారు. దీనికి దాదాపుగా రూ.76కోట్ల వరకు నిధులను ప్రభుత్వం మంజూరు చేయగా ఇది పూర్తైతే 8వేల ఎకరాలకు సాగునీరు అందుతుంది. ఈ ప్రాజెక్టు ఆధారంగా దుందుభీ వాగుపై సిర్సవాడ, పాపగల్, మేడిపూర్, ఉల్పరలాంటి పలు చోట్ల చెక్‌డ్యాంల నిర్మాణంతో సమీప ప్రాంతాల్లో భూగర్భ జలాలు పెరిగాయి. ఇలా జిల్లాలో ఎంజీకేఎల్ఐ ద్వారా 4లక్షల ఎకరాలకు సాగునీరు అందించడం విశేషం.మిషన్ కాకతీయ ద్వారా 1,567 చెరువులను పునరుద్ధరించారు. మత్స్యసంపద పెరిగింది. సాగు, తాగునీటి సమస్య తీరింది. గ్రామాలు, పట్టణాల్లో బోర్ పాయింట్ చూపించాల్సిన అవసరం లేకుండానే బోర్లు వేస్తున్నారు. ఇంతకు ముందు వెయ్యి ఫీట్లు డ్రిల్లింగ్ చేసినా నీళ్లు పడని ప్రాంతాల్లో 100 ఫీట్లకే కృష్ణమ్మ ఉబికి వస్తోంది. ఎప్పుడో సంతల్లో మాత్రమే కనిపించే చేపలు ఇప్పుడు రోజూ ఇంటి ఆ హారంగా మారాయి. ప శు గ్రాస సమ స్య తీరింది. ట్రాక్టర్లు, ఎద్దుల బండ్లల్లో గతంలో రైతులు పశువులను కాపాడుకునేందుకు పశుగ్రాసం, నీళ్ల కోసం పడిన కష్టాలు కనుమరుగయ్యాయి. ఏ డాదంతా వాన కాలంతో సంబం ధం లేకుండా వేసవి కాలంలోనూ చెరువు లు మత్తడి దుంకుతున్నాయి. ఇక 24 గంటలూ నీళ్లు, విద్యుత్ ఉచితంగా వస్తుండటంతో సేద్యం సంబురంగా సాగుతోంది. వరి, వేరుశనగ పంటల సాగు గణనీయంగా పెరిగింది. పట్నాలు వలస వెళ్లిన పేదలు ఊళ్లోనే పనులు దొరుకుతుండటంతో స్వగ్రామాలకు చేరుకొని కుటుంబాలతో హాయిగా జీవిస్తున్నారు. సాధారణానికి మించి పంటల సాగు జరుగుతోంది. దీనివల్ల భూముల ధరలు పదింతలయ్యాయి. ఇంతకు ముందు ఎకరం రూ.లక్ష పలకని భూములు రూ.25లక్షలుగా మారాయి. ఇలా బీడు భూములు కోట్లను కురిపిస్తున్నాయి. సామాన్యులను కుబేరుల్లా చేస్తున్నాయి. గ్రామాల్లో గుడిసెలు మాయమయ్యాయి. పట్టణాల్లో మేడలను తలపించేలా ఇండ్ల నిర్మాణాలు జరుగుతున్నాయి. వ్యవసాయ క్షేత్రాల వద్ద ఫాంహౌస్‌లు వెలుస్తున్నాయి. దీనంతటికీ మూలం ఒక్క మహాత్మాగాంధీ కల్వకుర్తి ప్రాజెక్టే కావడం అక్షరాలా నిజం. 1984లో అంకురార్ప ణ జరిగాక నీళ్లు వస్తాయా, కనీసం కృష్ణా నది చెంతనే ఉన్న కొల్లాపూర్‌కు చుక్క నీరైనా వస్తుందా అన్న సందేహాలున్న సమయంలో రాష్ట్రం ఏర్పాటు కావడంతో ప్రాజెక్టు స్వరూపం మారిపోయింది. ప్రాజెక్టు కోసం గతంలో ఎన్నో చేసినా నాటి పాలకులు పూర్తి స్థా యిలో దృష్టి సారించలేదు. సీ ఎం కేసీఆర్ వల్ల కందనూలు కు ఎంజీకేఎల్ఐ ప్రాజెక్టు ద్వారా కృష్ణానది తరలి వచ్చింది. రైతుల క న్నీళ్లను తుడిచి జి ల్లా వరప్రదాయి నిగా మారింది.

**ప్రాజెక్టు ద్వారా సాగునీరు అందే ప్రాంతాలు**

| | | | | | |
|---|---|---|---|---|---|
| కొల్లాపూర్ నియోజకవర్గం | కొల్లాపూర్ | కోడేరు | పెద్దకొత్తపల్లి | పాన్‌గల్ | |
| అచ్చంపేట నియోజకవర్గం | అచ్చంపేట | బల్మూర్ | లింగాల, | ఉప్పునుంతల, | వంగూరు |
| నాగర్‌కర్నూల్ నియోజకవర్గం | నాగర్‌కర్నూల్ | బిజినేపలి | తాడూరు | తిమ్మాజిపేట | తెలకపల్లి |
| కల్వకుర్తి నియోజకవర్గం | కల్వకుర్తి | వెల్దండ | మాడ్గుల | | |
| జడ్చర్ల నియోజకవర్గం | మిడ్జిల్ | | | | |
| వనపర్తి నియోజకవర్గం | వనపర్తి | గోపాల్‌పేట | పెద్దమందడి | ఖిల్లాఘణపూర్ | |

**ప్రాజెక్టు ప్రతిపాదిత నీటిపారుదల లక్ష్యం**

| రిజర్వాయర్లు కాలువలు | ఎకరాలు |
|---|---|
| ఎల్లూరు, సింగోటం | 13,000 |
| జొన్నలబొగుడ | 57,000 |
| గుడిపల్లి పరిధిలో | |
| కల్వకుర్తి ప్రధాన కాలువ | 18,000 |
| అచ్చంపేట బ్రాంచ్ కాలువ | 90,000 |
| ఘణపూర్ బ్రాంచ్ కాలువ | 25,000 |
| బుద్ధారం కుడి ప్రధాన కాలువ | 20,674 |
| చివరి డిస్ట్రిబ్యూటర్ డీ -82 | 37,742 |
| మొత్తం | 4,23,416 |

### సీఎం కేసీఆర్ వల్లే సాధ్యమైంది



సీఎం కేసీఆర్ నాయకత్వం వల్లే ఎంజీకేఎల్ఐ ప్రాజెక్టు పూర్తయ్యింది. నాటి పాలకులు పెండింగ్‌లో ఉంచితే సీఎం ప్రారంభించారు. దీనివల్ల గతంలో కంపచెట్లతో ఎకరా రూ.50వేలు పలకనిభూముల ధరలు ఇప్పుడు ఎకరా పాతిక లక్షలకు చేరుకుంది. ఇతర ప్రాంతాల ప్రజలు వచ్చి భూములు కొంటున్నా దొరకడం లేదు. దండగ అన్న వ్యవసాయం పండుగలా మారింది. రైతులంతా తమ పొలాల్లో పని చేసుకుంటూ ఉన్న ఊళ్లోనే కుటుంబాలతో సంతోషంగా జీవిస్తున్నారు. పాలమూరు ఎత్తిపోతల కూడా పూర్తి చేయడం అదృష్టం. రాబోయే కాలంలో కందనూలు జిల్లా మరో కోనసీమలా మారుతుంది.

**- మర్రిజనార్దన్‌రెడ్డి, నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే**

# క్రీడలకు నెలవు..

- పాలమూరు జిల్లాలో మైదానాలకు మహర్దశ
- రూ.11.98 కోట్లతో మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియం..
- రూ.8 కోట్లతో సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్ ఏర్పాటు
- మూడు నియోజకవర్గాల్లో ఐదు మైదానాలు
- ఇప్పటివరకు రూ.51.29 కోట్లు మంజూరు
- క్రీడాకారులు ఎదిగేందుకు సర్కారు దోహదం

మహబూబ్‌నగర్ టౌన్, అక్టోబర్ 19 : రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులను ప్రోత్సహించడంలో భాగంగా మైదానాలు, స్టేడియం ల ఆధునీకరణ, క్రీడా కోర్టులు ఏర్పా టు చేస్తున్నారు. దీంతో మైదానాలకు మహర్దశ చేకూరింది. క్రీడాకారులు వాకింగ్ చేసేందుకు కూడా వీల్లే ని మహబూబ్‌నగర్ స్టేడియం స్టేడి యం నూత న హంగులు అద్దుకున్నది. చాలా రో జుల త రువాత వచ్చిన వారికి ఇది మహబూబ్‌నగర్ స్టేడియమేనా అ న్న సందేహం కలగక మాన దు. రూ.కోట్ల నిధులు వెచ్చించి ప్రధాన స్టేడి యాన్ని అం దం గాము సాబు చేశారు. మల్టీ పర్పస్ ఇండోర్ స్టేడియం నిర్మించారు. వాలీబాల్ అ కాడమీ పనులు వేగంగా జరుగుతున్నాయి. స్టేడియంలో అధునాతన సింథటిక్‌తో కూడిన అథ్లెటిక్స్ ట్రాక్ సైతం మంజూరు కావ డం విశేషం. జిల్లాలోని మూడు నియోజకవర్గాలకు ఐ దు మినీ స్టేడియాలు మంజూరు కాగా.. ఇప్పటికే మూడు చోట్ల పనులు పూర్తయ్యాయి, రెండు స్టేడియాల పనులు చేపట్టాల్సి ఉన్నది. ఇలా స్వరాష్ట్రంలో మహబూబ్‌నగర్ జిల్లాకు క్రీడల కోసం రూ.51.29 కోట్లు మంజూరుకాగా, సగానికి పైగా పనులు పూర్తయ్యాయి. కొన్ని పనులు తుది దశలో ఉన్నాయి. ప్రధాన స్టేడియంలో ఆధునీకరణ పనులు పూర్తయ్యా యి. రూ.2.50 కోట్లతో క్రీడాకోర్టులు నిర్మించారు. వాలీబాల్, బాస్కెట్‌బాల్, ఆర్చరీ, కబడ్డీ, అథ్లెటిక్స్ కోర్టులు ఏర్పాటు చేశారు. క్రీడాకారులు జిల్లా కేంద్రంలో ఇం డోర్ స్టేడియం కోసం ఎన్నో ఏండ్లుగా ఎదురుచూశారు. 2021 ఆగస్టు 29న జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని రూ.11.98 కోట్లతో మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియం పనులు షురూ చేశారు. ఈ నిధులతో స్టేడియం భవనానికి రూ.6.99 కోట్లు, మల్టీపర్పస్ అభివృద్ధికి రూ.2.20కోట్లు, రెండో అంతస్తు నిర్మాణానికి రూ.2.79 కోట్లు వెచ్చించారు. పనులు పూర్తి కావడంతో ఇటీవల ఇండోర్ స్టేడియాన్ని మంత్రి శ్రీనివాస్‌గౌడ్, క్రీడాకారిణి గుత్తాజ్వాల ప్రారంభించారు. దీంతో క్రీడాకారులు ఇండోర్ ఆటలు సాధన చేసుకునేందుకు వీలు కలిగింది. ఈ స్టేడియంలో అంతర్జాతీయ పోటీలు సైతం నిర్వహించునేలా సుందరంగా తీర్చిదిద్దారు. ప్రేక్షకులు కూర్చొని వీక్షించేలా గ్యాలరీ, కుర్చీలు ఏర్పాటు చేశారు. కాగా, అదనంగా మల్టీపర్పస్ ఇండోర్ అభివృద్ధి పనులకు ఇటీవల రూ.16.68కోట్లు మంజూరయ్యాయి. వీటితో మరిన్ని క్రీడా కోర్టులు తదితరాలతో ముస్తాబు చేస్తారు. స్టేడియం ఆధునీకరణ పనుల్లో భాగంగా అథ్లెటిక్స్ ట్రాక్ పూర్తిగా దెబ్బతిన్నది. దీంతో క్రీడాకారులు ఆడుకునేందుకు వీలు లేకుండా మారింది. ఈ క్రమంలో ఇటీవల రూ.8కోట్లతో మహబూబ్‌నగర్ స్టేడియంలో సింథటిక్ అథ్లెటిక్స్ ట్రాక్ మంజూరైంది. 8 వరుసల్లో నిర్మిస్తున్న ట్రాక్ అందుబాటులోకి వస్తే జాతీయ, అంతర్జాతీయ క్రీడా



పాలమూరులోని ప్రధాన స్టేడియం ఆధునీకరణ

### పోటీలు సైతం నిర్వహించుకునేలా..

జిల్లా కేంద్రంలోని ఎంవీఎస్ డిగ్రీ కళాశాలలో రూ.2.65 కోట్లతో మినీ ఇండోర్ స్టేడియాన్ని అధునాతనంగా నిర్మించారు. ఇందులో ఇండోర్ ఆటలతోపాటు జిమ్ కూడా చేసుకునేందుకు వీలున్నది. టేబుల్ టెన్నిస్, షటిల్ బ్యాడ్మింటన్ తదితర ఇండోర్ క్రీడలు ఆడుకోవచ్చు. అలాగే దేవరకద్ర నియోజకవర్గంలోని చిన్నచింతకుంట మండలంలోని అల్లీపూర్ గ్రామంలో రూ.1.29కోట్లతో ఇండోర్ స్టేడియం నిర్మించారు. భూత్పూరు మండలం పోతులమడుగులో రూ.3.40 కోట్లతో నిర్మిస్తున్న మినీ ఇండోర్ స్టేడియం పనులు తుది దశకు చేరుకున్నాయి. జడ్చర్లలో ఇండోర్ స్టేడి యం నిర్మాణానికి రూ. 90లక్షలు మంజూరయ్యాయి. అలాగే నూతనంగా హన్వాడ మండలంలో మినీ స్టేడి యం నిర్మాణానికి రూ. 3.70కోట్లు మంజూరయ్యాయి. త్వరలో పనులు ప్రారంభం కావాల్సి ఉన్నది. ఇలా ఇక్కడి నుంచే క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఎదిగేందుకు దోహదపడేలా సర్కారు కృషి చేస్తున్నది.



సీసీకుంట మండలం అల్లీపూర్‌లో నిర్మించిన మినీ ఇండోర్ స్టేడియం

# నిధుల వరద

- వనపర్తిలో 38 పనులకు రూ.569 కోట్లు
- అభివృద్ధికి ప్రాధాన్యమిచ్చిన సర్కారు
- చెరువైన పరిపాలన.. ఉన్నత విద్యకు ఊతం
- మంత్రి నిరంజన్‌రెడ్డి చొరవతో ఫండ్స్
- చెరువుల పునరుద్ధరణకు శ్రీకారం
- మారుతున్న జిల్లా స్వరూపం



వ్యవసాయ మార్కెట్ కమిటీ

వనపర్తి, నమస్తే తెలంగాణ, అక్టోబర్ 19 : దశాబ్దాల తరబడి ప్రభుత్వాలు..పాలకులు కొనసాగినా సామాన్య ప్రజలకు అవసరమైన మౌలిక సదుపా యాలను కల్పించడంలో విఫలమయ్యారు. ఎన్నికలు వచ్చినప్పుడల్లా ఏదో ఒకటి...అరపనులను చెప్పి వాటిని కూడా ప్రజల దరికి చేర్చని పరిస్థితులు గతంలో మన కండ్ల ముందున్నాయి. సమైక్యపాలనలో తెలంగాణ ప్రాంతనికి అభివృద్ధి పనులు మంజూరు కావాలంటే.. ఎన్ని కుట్రలు.. కుతంత్రాలో తెలియనివి కాదు. ఆ పరిస్థితుల నుంచి తెలంగాణ విముక్తి పొంది దశాబ్దాకాలానికి చేరువవుతుంది. సొంత రాష్ట్రాన్ని సా ధించుకున్న ఈ దశాబ్ద కాలంలోనే అనేక మార్పులను చూస్తున్నాం. కోట్లాది రూపాయలను మంజూరు చేయించుకొని అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్న వైనం అబ్బురపరుస్తున్నది. వనపర్తి నియోజకవర్గం వివాదాలకు దూరం.. విద్యకు దగ్గరగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతం. గత సమైక్య పాలనలో ఇక్కడ అభివృద్ధి అంతంత మాత్రం గానే జరిగింది. ఎన్నో అవకాశాలున్నా..నిధుల మంజూ రుకు నోచుకోలేదు. 60ఏండ్లకు పైగా పాలించిన ప్ర భుత్వాలు ఈ ప్రాంత అభివృద్ధికి నిధులు మంజూరు చేయడంలో అన్యాయం చేశాయి. అయితే, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుతో ఒక్కసారిగా ఆ పరిస్థితులు మా రిపోయాయి. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తక్కువ సమ యంలోనే ఎక్కువ నిధులు మంజూరు చేసి అభివృద్ధిని పరుగులు పెట్టిస్తుండటం నేటి బీఆర్ఎస్ ప్రభుత్వ పని విధానానికి నిదర్శనంగా నిలుస్తున్నది. ప్రజా సమస్యల పరిష్కారానికి సీఎం కేసీఆర్ ప్రాధాన్యతనివ్వడంతో కోట్లాది రూపాయలతో పనులు పూర్తి చేసుకొని ప్రజల ముంగిట్లోకి చేరుతున్నాయి.

### నిధుల వరద

నియోజకవర్గ పరిధిలో దాదాపు 38పనులకు రూ.569 కోట్లను బీఆర్ఎస్ ప్రభుత్వం మంజూరు చేసింది. కొత్త రాష్ట్రంలో భారీగా నిధులు మంజూరు చేసి ముఖ్యమైన పనులను పూర్తి చేయడంతో నియోజకవర్గంలో మార్పులు వచ్చి కొత్తశోభ సంతరించుకున్నది. గ్రామాల నుంచి పట్టణాలకు వరకు అన్ని రకాల అభివృద్ధి పనులను ఏర్పాటు చేయడంతో ప్రజలకు కనీస అవసరాలు తీరుతున్నాయి. కళాశాలలు, దవాఖానలు, సంక్షేమ భవనాలు, ప్రభుత్వ కార్యాలయాలు అనేకం మం జూరు చేయించుకొని నిర్మాణాలను సహితం పూర్తి చేసి వినియోగంలోకి తీసుకొచ్చారు.

### మంత్రి సింగిరెడ్డి ముందు చూపు....

వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ముందు చూపు వల్లే వనపర్తికి అవసరమైన పనులను మంజూరు చేయించారు. ఎమ్మెల్యే అయిన తొలిసారే అనేక ప్రాధాన్యతగల పనులపై దృష్టి సారించారు. వనపర్తికి ఎమ్మెల్యేలుగా అయినవారంతా ఇలా వనపర్తి అభివృద్ధిపై దృష్టి నిలిపితే పరిస్థితి మరోలా ఉండేది. ఇంతకాలం అభివృద్ధికి నోచుకోని ప్రాంతానికి ఇలా ఒక్కసారి వరదలా నిధులను మళ్లించి దీక్ష పనులను చేయించి ప్రజలకు వనరులను సమకూర్చడంలో మంత్రి నిరంజన్‌రెడ్డి సఫలం చెందారు. మంజూరైన పనుల్లో చాలా వరకు పూర్తయ్యాయి. ఇంకా కొన్ని పనులు మాత్రమే చేపట్టాల్సి ఉంది. కొన్ని సాంకేతిక కారణాల వల్ల పనులు పూర్తి కాలేదు. ఇదిలా ఉంటే, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడి పదవిలో కొ నసాగినప్పుడు సహితం సింగిరెడ్డి అనేక పనులను మం జూరు చేయించి అభివృద్ధికి బాటలు వేశారు.

### మారుతున్న స్వరూపం

అభివృద్ధి పనుల వేగంతో వనపర్తి నియోజకవర్గ స్వరూ పం మారిపోతుంది.రోడ్ల విస్తరణతో పట్టణమంతా విశాలమైన రోడ్లతో సుందరంగా మారింది. నూతన భవనాలు, సెంట్రల్ లైటింగ్ తళతళ మెరుస్తుంది. ఇక కొత్త కలెక్టరేట్, ఎస్పీ కార్యాలయాల సముదాయాలు జిల్లా కేంద్రానికి కొత్త శోభను తెచ్చాయి. కొత్తగా వచ్చిన విద్యా సంస్థలతో విద్యార్థిలోకం సంతోషపడుతున్నది. విద్య, వైద్య రంగాల్లో వనపర్తి నేడు పరుగులు పెడుతున్నది. పేదలకు వైద్యసేవలు అందించడంలోనూ ప్రైవేట్‌కు మించి సర్కారు సేవలు అందుతున్నాయి.

తక్కువ సమయంలో ఇలా ఎక్కువ అభివృద్ధి పనులను మం జూరు చేయించుకొని, వాటిని పూర్తి చేసుకోవడం ద్వారా జిల్లా సర్వతోముఖాభివృద్ధికి మార్గం సుగమంగా మారింది.

| మంజూరైన పని | నిధులు |
|---|---|
| మదర్ అండ్ చైల్డ్ కేర్ సెంటర్ | రూ.16 కోట్లు |
| సీహెచ్‌సీ ఖిల్లాఘణపురం | రూ.4.75 కోట్లు |
| తెలంగాణ డయాగ్నొస్టిక్ హబ్ | రూ.1.20 కోట్లు |
| తెలంగాణ డ్రగ్ స్టోర్ | రూ. 3.60 కోట్లు |
| ప్రభుత్వ నర్సింగ్ కళాశాల | రూ. 45కోట్లు |
| పీహెచ్‌సీ కర్ణెతండా | రూ. 2 కోట్లు |
| క్రిటికల్ కేర్ యూనిట్ | రూ.16 కోట్లు |
| కలెక్టరేట్ సమూదాయం | రూ.62 కోట్లు |
| ఎస్పీ కార్యాలయం | రూ.25 కోట్లు |
| విత్తన కార్యాలయం | రూ.3.26కోట్లు |
| విత్తన ధ్రువీకరణ కార్యాలయం | రూ.80లక్షలు |
| ఎకో పార్క్ | రూ.30లక్షలు |
| ఎఫ్ఆర్‌వో క్వార్టర్స్ | రూ.30లక్షలు |
| ఎఫ్ఆర్‌వో క్వార్టర్స్ ఖిల్లాఘణపురం | రూ.40లక్షలు |
| గిరిజన భవనం | రూ.1.21కోట్లు |
| టౌన్ హాల్ | రూ.5.75కోట్లు |
| మార్కెట్ యార్డు | రూ.44 కోట్లు |
| వే సైడ్ మార్కెట్ | రూ.2.80 కోట్లు |
| మత్స్య కళాశాల పెబ్బేరు | రూ.31.50 కోట్లు |
| షాదీఖాన వనపర్తి | రూ.2.80 కోట్లు |
| షాదీఖాన పెబ్బేరు | రూ.50 లక్షలు |
| షాదీఖాన గోపాల్‌పేట | రూ.25 లక్షలు |
| షాదీఖాన ఖిల్లాఘణపురం | రూ.25 లక్షలు |
| మెడికల్ కళాశాల | రూ.184 కోట్లు |
| ఏడీప కార్యాలయ భవనాలు | రూ.40 లక్షలు |
| సాయిల్ టెస్టింగ్ ల్యాబ్ | రూ.92 లక్షలు |
| అర్అండ్‌బీ అతిథి గృహం | రూ.1.40కోట్లు |
| ఆరు మండలాల్లో కమ్యూనిటిహాళ్లు | రూ.4.50కోట్లు |
| అంబేద్కర్ భవనం | రూ.3.35కోట్లు |
| బైపాస్ రోడ్డు | రూ.73 కోట్లు |
| నల్లచెరువు పునరుద్ధరణ | రూ.11.96కోట్లు |
| లక్ష్మీకుంట పునరుద్ధరణ | రూ.60లక్షలు |
| చిల్డ్రన్ హోం | రూ.80లక్షలు |
| ఓల్డ్ ఏజ్ హోం | రూ.50లక్షలు |
| వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ | రూ.4కోట్లు |
| ఆంజనేయస్వామి టెంపుల్ ఏదుల | రూ.50 లక్షలు |
| జిల్లా దవాఖాన | రూ.5.75కోట్లు |